

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం | 8 | అక్టోబర్ | 2023 | పేజీలు : 9


## ప్రశంసా పత్రాలు అందజేత



**సూర్యాపేట అక్టోబర్ 07 మనం ప్రతినిధిః** లోక్ అదాలత్ కార్యక్రమంలో బాగా పని చేసిన పోలీస్ సిబ్బందికి కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, జిల్లా కోర్టు జడ్జీ రాజగోపాల్, ఎస్పీ రాజేంద్ర ప్రసాద్‌లు ప్రశంసా పత్రాలను అందజేశారు. శనివారం కోర్టు ఉన్నత స్థాయి కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... ప్రణాళిక ప్రకారం కేసుల విభజనతో 18వేలకు పైగా కేసులు సిబ్బంది సమన్వయంతో పని చేయడం వల్ల పెద్ద మొత్తంలో సెప్టెంబర్ నెలలో పరిష్కరించుకోవడం జరిగిందని, ఈ కేసుల పరిష్కారంలో బాగా పని చేసిన పోలీసు సిబ్బంది అందరికి రివార్డు మేళా నిర్వహించి, ప్రశంసా పత్రాలను అందజేశామని తెలిపారు. ప్రశంసా పత్రాలు అందుకోవడం విధులలో ఉన్నతంగా ఇంకా బాగా పనిచేసేందుకని, ఈపత్రాలు తమ విధులను గుర్తు తెస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జడ్జీ సురేష్, అధనపు జూనియర్ సివిల్ ప్రశాంతి, ఎక్సైజ్ సూపరిండెంట్ అనిత, ట్రెజరీ అధికారి రవికూమార్, డిఎఫ్ఓ సతీష్, జైల్ అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## జీవవైవిధ్యం మానవుని మనుగడకు ఆధారం

**– జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి**



**భువనగిరి, అక్టోబర్ 7 (మనం న్యూస్):** జీవవైవిధ్యం ప్రకృతి ఇచ్చిన వరమని, మానవుని మనుగడకు ఆధారమని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి అన్నారు. శనివారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామపంచాయతీల సర్పంచులకు జీవ వైవిధ్య చట్టం 2002 ప్రకారం జీవ వైవిధ్య యాజమాన్య కమిటీల పాత్ర, కార్యాచరణ విధానాలు, అడవులు, పర్యావరణ పరిరక్షణ, గిరిజన సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, ఉద్యానవనాలు, పశు సంవర్ధకం, వైద్యం తదితర సంబంధిత ప్రభుత్వ శాఖలతో జీవ వైవిధ్య కమిటీల పాత్ర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన గ్రామపంచాయతీ సర్పంచులను ఉద్దేశించి మాట్లాడుతూ జీవవైవిధ్యం ప్రకృతి ఇచ్చిన వరమని, అది మానవుని మనుగడకు ఆధారమన్నారు. జీవవైవిధ్యం అంటే పర్యావరణంతో సహా ప్రకృతిలోని జీవరాసులన్నీ కలసి ఉన్న విధానమే జీవవైవిధ్యమని, దానిని కాపాడుకోవడం మన తక్షణ కర్తవ్యమని, ప్రకృతి మనకు అన్నింటిని సమకూరుస్తుందని, మనం ప్రకృతిని కాపాడితే అది మనల్ని కాపాడుతుందని అన్నారు. అడవుల వలన మనకు ఎంత ఉపయోగమున్నదో మన అందరికి తెలిసిన విషయమేనని, ముఖ్యంగా వాతావరణంలోని కార్బన్ డై ఆక్సైడ్ గ్రహించి ప్రాణ వాయువైన ఆక్సీజన్ విడుదల చేస్తాయని, వాతావరణాన్ని వేడి నుండి కాపాడి వర్షాలను కురిపిస్తాయని, వరదలను నిరోధించి మానవునికి కావలసిన ఎన్నో అవసరాలను తీరుస్తాయని, మన దేశంలోని అడవులు ఎంతో జీవవైవిధ్యానికి పెట్టింది పేరని, జీవవైవిధ్యాన్ని అంతరించకుండా పరిరక్షించవలసిన బాధ్యత మన అందరిపై ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జీవ వైవిధ్య సంస్థ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ శిల్పి శర్మ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సి.హెచ్. కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కేసిఆర్ లక్ష్యం



**పెన్‌పహాడ్ అక్టోబర్ 07 మనం న్యూస్:** తెలంగాణ ప్రజల సంక్షేమమే సిఎం కేసిఆర్ లక్ష్య ్యమని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామంలో జంగాలగుడెం కాలనీలో వంద డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా మైనార్టీ కమ్యూనిటీ హాలుకు శంకుస్థాపనకు శ్రీకారం చుట్టారు. అనంతరం అనాజీ పురం సర్పంచ్ చెన్ను శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్, బాజాపా పార్టీలకు చెందిన 82 మంది కార్యకర్తలు బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వీరికి మంత్రి పార్టీ కండువ కప్పి సావదానంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెమ్మాది బిక్షం, బిఆర్‌ఎస్ నాయకులు దొంగరి యుగేంధర్, నాతాల జానకీరాంరెడ్డి, వెన్నె సీతారంరెడ్డి, సర్పంచ్ సుధాకర్, ఎంపిటిసి నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి, నాగేశ్వర్రావు, రమణ, దేవయ్య, రేవతి, జానకీరాములు, నాగార్జున శ్రీకాంత్, ఒంటెద్దు నర్సింహరెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలపై డి.సి.ఇ.బి.అధికారుల వేధింపులు

**– ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న అధికారులు**
**– ప్రైవేటు పాఠశాలకు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రశ్నా పత్రములు అందించని డి.సి.ఇ.బి. అధికారులు**
**–డబ్బులిస్తే గుర్తింపు లేని పాఠశాల కూడా ప్రశ్నాపత్రముల పంపిణీ**



**నల్గొండ, అక్టోబర్ 7( మనం న్యూస్ ) :** ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో 6 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు చదివే విద్యార్థులకు సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలు సంవత్సరమునకు రెండుసార్లు నిర్వహించబడతాయి. అట్టి పరీక్షలకు ప్రశ్నాపత్రములను జిల్లా కామన్ పరీక్షల విభాగం (డి.సి.ఇ.బి.)అన్ని పాఠశాలకు అందిస్తుంది. దీనికిగాను ప్రశ్నా పత్రముల తయారీకి విద్యార్థుల వద్ద పరీక్ష ఫీజులను వసూలు చేస్తారు. మొదట అట్టి పరీక్ష ఫీజు ఈ సంవత్సరమునకు 6, 7, 8 వ తరగతి వరకు 130 రూపాయలు, 9వ మరియు 10 వ తరగతి విద్యార్థులకు 150 రూపాయలుగా నిర్ణయించగా, తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాల యాజమాన్య సంఘం ( ట్రస్మా) డి.సి.ఇ.బి. ఈ సంవత్సరం పరీక్ష ఫీజులను చాలా పెంచిందని, అట్టి ఫీజులను తగ్గించాలని జిల్లా మంత్రివర్యులు గుంతకండ్ల జగదీశ్ రెడ్డి గారికి విన్నవించగా, వారు పరీక్ష ఫీజులు తగ్గించాలని జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం బిక్షపతి గారికి తెలిపారు. మంత్రిగారి ఆదేశాల మేరకు గత సంవత్సరం పరీక్ష ఫీజులను 6,7,8 వ తరగతులకు 90 రూపాయలు, 9, 10 వ తరగతులకు 120 రూపాయలు చెల్లించమని మౌఖిక ఆదేశాలను జారీ చేయగా జిల్లాలో వున్న అన్ని ప్రయివేటు పాఠశాలు తగ్గిన ఫీజులను చెల్లించాయి. సమ్మేటివ్ అసెస్మెంట్ - 1 పరీక్షలు తేదీ 05-10-2023 గురువారం నుండి జరుగుతున్నాయి. ఇట్టి పరీక్షల ప్రశ్నాపత్రంలను డి.సి.ఇ.బి. వారు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పంపక, తక్కువగా పంపారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రశ్నాపత్రాలు పంపకుండా, తక్కువగా ఎలా పంపుతారని అడగగా మీరు మంత్రి గారితో చెప్పి ప్రశ్నాపత్రంల ఫీజులు తగ్గిస్తారా, మేము ప్రశ్నాపత్రంలను తగ్గించి పంపించాము, మీరు ఎవరితో చెప్పుకుంటారో చెప్పుకోండి అని ఇష్టారాజ్యాంగ మాట్లాడుతున్నారని,కావున డి.సి.ఇ.బి. అధికారులను సస్పెండ్ చేసి చర్యలు తీసుకోవాలని ప్రైవేట్ విద్యా సంస్థల వ్యవహర్తలు కోరుతున్నారు. జిల్లాలో గుర్తింపు లేని పాఠశాలకు కూడా డబ్బులు ఎక్కువ వసూలు చేసి ప్రశ్నాపత్రంలను అందించారని తెలిపారు.

**డాక్టర్ కోడి శ్రీనివాసులుట్రస్మా జిల్లా అధ్యక్షుడు**

వాస్తవంగా పరీక్ష ఫీజులను జిల్లా మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి గారికి చెప్పి తగ్గించామని, మా ప్రైవేటు పాఠశాలలపై కక్ష ధోరణితో తక్కువ ప్రశ్నా పత్రంలు పంపారని, అన్ని పాఠశాలలో తక్కువ వచ్చిన పేపర్లను జిరాక్స్ తీసుకుంటున్నామని, జిరాక్స్ తీసుకునే సమయంలో జిల్లాలో ఏ ఒక్క పాఠశాలలో పేపర్ అవుట్ అయినా జిల్లా మొత్తం పేపర్ అవుట్ అవుతుందని, కనీస పరిజ్ఞానం లేకుండా ఇష్ట రాజ్యాంగ డి.సి.ఇ.బి. అధికారులు వ్యవహరిస్తున్నారని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

## బైండ్ల కుల ఆత్మగౌరవ భవనం ఏర్పాటు చేయాలి



**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 07 మనం న్యూస్:** తాము ఎంతో కాలం నుండి సూర్యాపేట జిల్లా కేంద్రంలో నివసిస్తున్నామని, ఇన్నాళ్లు ఏ ప్రభుత్వం తమను పట్టించుకున్నపాపనపోలేదని, రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాలకు ఆర్థిక చేయుతను అందిస్తునే, కుల ఆత్మగౌరవ భవన నిర్మాణానికి అవకాశం కల్పిస్తుందని ఇందులో తమకు ఒక ఆత్మగౌరవ భవనం ఏర్పాటు చేయాలని బైండ్ల సంఘం అధ్యక్షుడు చిలక శ్రీను రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని శనివారం కోరారు. స్వరాష్ట్రం కొరకు తమ కులము ఉద్యమం చేపట్టిందని, ఉమ్మడి జిల్లాలో లక్షకంటే ఎక్కువ జనాభా కలిగి ఉన్న తాము నిరుపేద కుటుంబాలుగా రోజువారి కూలీపనులు చేస్తు జీవిస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు ఎంతో చేయూత ఇస్తుందని, బైండ్ల కులానికి చెందిన తమకు ఆర్థికంగా బలపడేందుకు అవకశాన్ని అందించాలని కోరారు. జిల్లాలో తమకు ఒక ఆత్మగౌరవ భవనానికి అవకాశం కల్పించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు చిన్నపంగు జనార్ధన్, కారంపుడి వెంకన్న, కందుకూరి రవి, నాగరాజు, పడిసిరి సైదులు, రేణుక, లక్ష్మీ, భవానీ, తదితరులు పాల్గోన్నారు.

# సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందించాలి

**– సీపీఎం మండల కార్యదర్శి పోషనబోయిన హుస్సేన్**

**హుజూర్‌నగర్/పాలకీడు,అక్టోబర్7, మనంన్యూస్‌:** తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకు కాకుండా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అందిస్తున్నారని సీపీఎం మండల కార్యదర్శి పోషనబోయిన హుస్సేన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.... బీసీ, దళిత,మైనార్టీ బంధు పథకాలలో, గృహలక్ష్మి పథకంలో లబ్దిదారుల ఎంపికలో అర్హులను కాకుండా అధికార పార్టీకి చెందిన కార్యకర్తలను, అనర్హులను ఎంపిక చేశారని ఆరోపించారు. దీనిపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి అర్హులైన పేదప్రజలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు చింతకుంట్ల వీరయ్య, ఖాసీం, భిక్షం, పిన్నపరెడ్డి వెంకట్‌రెడ్డి, వెంకటయ్య, నర్సింహచారి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



పాలకీడులో.... మండల పరిధిలోని బొత్తలపాలెం గ్రామంలో శనివారం దళితబంధు పథకంలో లబ్దిదారులను అర్హులైన నిరుపేదలను గుర్తించకుండా కేవలం బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారికే ఇస్తున్నారని ఆరోపిస్తూ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి వాహనాన్ని దళితసంఘాల నాయకులు, మహిళలు అడ్డుకున్నారు. పోలీసులు దళితులపై దాడి చేయడం ముఖ్యంగా దళితమహిళలపై, ఎంపీపీ భూక్య గోపాలనాయక్‌పై చేయి చేసుకున్న ఎస్ఐను సస్పెండ్ చేయాలని బీఎస్పీ నియోజకవర్గ ఇంఛార్జ్ బొల్లగాని సుబ్బు అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఎంపికలో అర్హులైన నిరుపేదలను ఎంపిక చేయడంలో స్థానిక అధికారులు పూర్తిగా విఫలమైనారన్నారన్నారు. దళిత గిరిజన నాయకులపై దాడులు చేసిన వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

# పామాయిల్ పంటసాగుపై అవగాహన

**తిరుమలగిరి అక్టోబర్ 07 మనం న్యూస్‌:** మండల పరిధిలోని వెలిశాల గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు పామాయిల్ పంట సాగుపై అధికారులు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... నీటి వసతి సంవత్సరంపొడువున ఉన్న రైతులు పామాయిల పంటను సాగు చేస్తే మంచి దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వం పామాయిల్ పంట రూ. 200 ఒక్కో మొక్కకు ధర ఉండగా, రైతులు కేవలం రూ. 20ల చొప్పున 57 మొక్కలకు రూ. 1140 ని చెల్లించి పంటకు డ్రీప్ వేసుకోడానికి ఎస్సీ, ఎస్టీ రైతులకు వంద శాతం సబ్సిడీని, ఓబిసిలకు 5 ఎకరాల లోపు ఉంటే 90 శాతం సబ్సిడీ, 5 ఎకరాలకు పైగా ఉంటే 80 శాతం సబ్సిడీని సర్కార్ అందిస్తుందని తెలిపారు. ఒక్కసారి పంట వేశాక 30 సంవత్సరాల పాట పంట దిగుబడి చేసుకోవచ్చునని పేర్కొన్నారు. ఒక్కో దిగుబడికి 4 సం. లు పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల వీరయ్య, రైతులు సోమిరెడ్డి, యాదగిరి, విజయ్‌గోపాల్‌రెడ్డి, యాదయ్య, యాకన్న, విస్తరణ అధికారి శ్రీను, ఆయిల్ పీల్డ్ స్టాఫ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన పేదలందరికి డబుల్‌బెడ్ రూం ఇండ్లు

**– ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**

**గరిడేపల్లి,అక్టోబర్7,మనంన్యూస్‌:** అర్హులైన ఇండ్లు లేని నిరుపేదలందరికి డబుల్‌బెడ్ రూం ఇండ్లు అందిస్తామని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గరిడేపల్లి మండలం కుతుబ్‌షాపురం గ్రామానికి చెందిన నిరుపేదలకు డబుల్‌బెడ్ రూం ఇండ్ల పట్టాలు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపడుతుందన్నారు. వచ్చే ఎన్నికలలో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీనే గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్, జెడ్పీటీసీ పొరెడ్డి శైలజరవీందర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ స్రవంతిశోభన్, సర్పంచ్ నల్లపాటి వీరమ్మభాస్కర్, లబ్దిదారులు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్‌లో....** మండల పరిదిలోని లింగగిరి గ్రామంలో ఈద్గా ప్రహరి గోడ నిర్మాణాకి, లింగగిరి సర్వారం, సీతారాంపురం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్‌లు కర్నాటి అంజిరెడ్డి, అద్దంకి సైదేశ్వర్‌రావు, ఎంపీటీసీ వల్లబనేని విజయలక్ష్మి, ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.





## డబుల్ బెడ్‌రూం ఇళ్లతోపేదల సొంతింటి కల సాకారమవుతున్నది



**పెన్‌పహాడ్, అక్టోబర్07(మనం న్యూస్):** డబుల్ బెడ్‌రూం ఇండ్లతో పేద ప్రజల సొంత ఇంటికల సహకారం అవుతుందని ఎంపీపీ నెమ్మది బిక్షం, జడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేధికలో మండల పరిధిలోని చిదేళ్ల గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూంలను దరఖాస్తు దారుల డ్రా పద్దతిలో ఎంపిక చేశారు. డ్రా పద్దతిలో 125 ఇండ్లకు గాను 100మందికి డ్రా పద్దతిలో అదృష్టం వరిచింది. మరో 25 ఇండ్లకు రెండో విడతలో ఎంపిక చేయనున్నట్లు తహసిల్దార్ తెలిపారు. ఈసందర్బంగా మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్టంలోని విధంగా అని హంగులతో ఒక్క రూపాయ లేకుండా ఇంటిని నిర్మాణం చేసి పేద ప్రజల సొంత ఇంటి కళను నెరవేర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డికి ప్రతి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. తహసిల్దార్ శేషగిరిరావు, సింగిల్ విండో ఛైర్మన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతల జానకిరాంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డి, బీజీగా గోపి, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు గుర్రం అమృతరెడ్డి, సూదిరెడ్డి సత్యనారాయణ, కిర్తి వెంకట్రావ్, చింత రాంబాబు, దేశగాని శ్రీనివాస్, బాదే ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## 15 ఇండ్లు ఎవరి కోసం



**ఆత్మకూర్ ఎస్ 07 మనం న్యూస్:** మండల పరిధిలోని మంత్రి జగదీష్‌రెడ్డి దత్తత గ్రామమైన ఏపూర్‌లో నిర్మించిన 65 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం శనివారం మండల కేంద్రంలోని రైతువేదికలో భారీ బందోబస్తు నడుమ డ్రా నిర్వహించారు. ఏడు సంవత్సరాల క్రితం గ్రామంలో డబుల్ బెడ్‌రూమ్ కోసం శంకుస్థాపన చేయగా అవి నేటికి నిర్మాణం పూర్తి కాలేదు. నల్లాలు విద్యుత్, రోడ్లు సౌకర్యాలు లేని 65 రెండు పడకల ఇండ్లలో 15 ఇండ్లను పంపిణి చేయకుండా ఆపడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. 275 మంది ఇండ్ల కోసం ధరఖాస్తు చేసుకోగా విచారణ పేరుతో 148 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం అందులో 50 మందికే ఇండ్లు కేటాయించడం పట్ల నిరుపేదలు అసంతృప్తిని వ్యక్తం చేశారు. అసంపూర్తిగా నిర్మాణలు చేసి పంపిణి చేసిన తీరును చూసి గ్రామస్తులు నివ్వెర పోతున్నారు. కొంతమంది డ్రాలో తమ పేరు రాకపోవడంతో కంటతడి పెట్టుకుటు వెనుదిరిగారు. కనీసం గృహలక్ష్మి పథకంలోనైన లబ్ధిదారులకు న్యాయం జర గాలని శనివారం సిపిఎం మండల కార్యదర్శి అవిరే అయ్యప్ప డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణయ్య, ఎమ్మార్వో మల్సూర్ నాయక్, సర్పంచ్ రజిత, సుధాకర్, ఎంపిటిసి మంజుల, శ్రీనివాస్, అంజయ, తదితరులు పాల్గొన్నారు.

## పండ్ల బండ్ల వ్యాపారుల సమస్యలు పరిష్కరించాలి

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 07 మనం న్యూస్:** జిల్లా కేంద్రంలో ఉన్న 5 వందల మంది కుటుంబాల చెందిన వివిధ ప్రాంతాల నుండి బ్రతుకుతెరువు కోసం ఇక్కడ తోపుడు బండ్ల పై పండ్ల వ్యాపారం చేస్తు కుటుంబాన్ని పోషించుకుంటున్నారని వారికి రూ. 5 లక్షల రుణాలను ఇప్పించాలని సిఐటియు ఆధ్వర్యంలో శనివారం నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, యాకలక్ష్మి, కోటగోపి, బొమ్మిడి లక్ష్మీనారాయణ, సాయికుమార్, వెంకన్న, పద్మ, పాపమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాత జగదీష్‌రెడ్డికి హృదయ పూర్వక కృతజ్ఞతలు



**సూర్యాపేట, అక్టోబర్07(మనం న్యూస్):** సూర్యాపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం పట్టణ పోటో గ్రాపర్ల సంక్షేమ భవన నిర్మాణం కొరకు రాష్ట్ర విద్యుత్ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆసంఘం అధ్యక్షులు కొచ్చర్ల రవి మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా పట్టణ ఫోటో గ్రాపర్ల సంక్షేమానికి జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేద్ద పీట వేస్తుందన్నారు. సూర్యాపేట పోటో, వీడియో గ్రాఫర్ల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర కార్యదర్శి గుణగంటి సురేష్, మల్లిఖార్జున్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు లాలు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండీ నజీర్, ఉపాధ్యక్షులు రాము, మధు, రవి, మహిళా ఫోటో గ్రాఫర్ పద్మ, రాష్ట్ర, జిల్లా కమిటీల నాయకులు పాల్గొన్నారు.

## పాలకీడు మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**పాలకీడు,అక్టోబర్7,మనంన్యూస్:** మండల పరిధిలోని జాన్‌పహడ్ దర్గా వద్ద అభివృద్ధి పనులకు హజరైన ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి దర్గాలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎస్‌డీఎఫ్ నిధుల నుండి మంజూరైన రూ. 50లక్షల నిధులతో రూ. 10లక్షలతో ఈద్గా పనులు, దర్గా వద్ద రూ. 24లక్షలతో టాయిలెట్స్ నిర్మాణాలు, రూ. 10లక్షలతో సెంట్రల్‌లైటింగ్ ఏర్పాటు, రూ. 16లక్షలతో నిర్మించనున్న డైనింగ్ హాల్ నిర్మాణపనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం రావిపహడ్ నూతన గ్రామపంచాయితీ భవనాన్ని ప్రారంభించారు. గుండెబోయిన గూడెంలో రూ. 1.50కోట్ల రూపాయలతో చేపట్టనున్న బీటీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ.... నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలలో ప్రజలకిచ్చిన హామీలు నెరవేరుస్తూ అభివృద్ధి చేపడుతున్నానన్నారు. పనిచేసే ప్రభుత్వానికే ప్రజల మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు కిష్టపాటి అంజిరెడ్డి, ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దసరా కానుకగా మహిళలకు బతుకమ్మ చీరల పంపీణీ



**మఠంపల్లి,అక్టోబర్7,మనంన్యూస్:** మండల పరిధిలోని మట్టపల్లి, జావ్లాతండా, సుల్తాన్‌పుర్‌తండా, పేదవీడు,వర్ధాపురం, మంచ్యతండా, చెన్నాయిపాలెం, తుమ్మలతండా, లాలీతండా, కామాక్షికుంటతండాలలో దసరా కానుకగా తెలంగాణ ప్రభుత్వం మహిళలకు చీరలు పంపీణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముడావత్ పార్వతికొండానాయక్, జెడ్పీటీసీ బానోత్ జగన్‌నాయక్‌లు ముఖ్యఅథితులుగా పాల్గొని వారి చేతుల మీదుగా బతుకమ్మ చీరలను పంపీణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దసరా పండుగ కానుకగా తెలంగాణ ప్రభుత్వం18సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపడుచులకు బతుకమ్మ చీరలు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు ఇస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. బతుకమ్మ, దసరా పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు విజయలక్ష్మి వెంకటరమణ, బీబీ కుతూబ్,బాచ్చలకూరి అఖిల, మీనా సక్రునాయక్, నాగునాయక్,టీక్యానాయక్, బోడి, ఎంపీటీసీ అశోక్‌నాయక్, ఎంపీడీవో జానకిరాములు, ఎంపీవో ఆంజనేయులు, బీఆర్ ఎస్ ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూం ఇళ్లను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలి



**జాజిరెడ్డిగూడెం, అక్టోబర్07(మనం న్యూస్):** డబుల్ బెడ్‌రూం ఇళ్లను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని జాజిరెడ్డిగూడెం ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. శనివారం అడివెంల గ్రామంలో డబుల్ బెడ్‌రూంల లబ్దిదారులను లాటరీ ద్వార ఎంపిక చేశారు. లాటరీలో వెల్లిన వారికి ఇళ్లను అందజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పెరుమాళ్ల పద్మవెంకటయ్య, తహసిల్దార్ జెక్కి శ్రీనివాస్, చిర్రబోయిన వెంకన్న, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల జోనల్ స్పోర్ట్స్ మీట్ క్రీడోత్సవాలకు ఎమ్మెల్యేకు రూ. 50వేల అందజేత




**తుంగతుర్తి, అక్టోబర్07(మనం న్యూస్):** తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల (ఆర్ఆర్‌పీ) తుంగతుర్తిలో అక్టోబర్13 తేది నుండి 16 తేది వరకు నిర్వహించే గురుకుల పాఠశాలల జోనల్ స్పోర్ట్స్ మీట్ క్రీడోత్సవాలకు రూ. 50వేల ఆర్ధిక సాయంను తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ పంపిచగా వాటిని శనివారం ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ, డీసీఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో ఛైర్మన్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్‌లు కళాశాల ప్రిన్సిపల్ శ్యామలతకు అందజేశారు.

## పాఠశాల విద్యుత్ బకాయికి రూ. 50వేల ఆర్థిక సాయం



**తిరుమలగిరి అక్టోబర్ 07 మనం న్యూస్:** పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బకాయి పడిన విద్యుత్ బిల్లును చెల్లించడానికి స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కూమార్ రూ. 50 వేలను ఆర్థిక సాయంను శనివారం అందజేశారు. దీనిని పట్టణ బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు సంకినేపల్లి రఘునందన్‌రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పాఠశాలకు రూ. 1,98,479 బాకీ ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి రూ. 50 వేలను అందించారని తెలిపారు. గతంలో కూడా కరెంట్ సమస్య ఉందని చెబితే రూ. 30వేలను పాఠశాల యాజమాన్యానికి అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సోత్తమ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకన్న, షకీల్, పాషా, యాకూబ్ పాష, ఎంఈఓ శాంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరల పంపిణి



**తిరుమలగిరి అక్టోబర్ 07 మనం న్యూస్:**

పట్టణంలోని 8వ వార్డులో మహిళలకు వార్డు కౌన్సిలర్ చాగంటి అన్నసూర్య శనివారం రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న బతుకమ్మ చీరలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జెర్రిపోతుల రాంబాబుగౌడ్, బిఆర్‌ఎస్ నాయకులు వెంకన్న, ఆర్పిలు సుకన్య, రేణుక, తదితరులు పాల్గోన్నారు.

**గుండెపురి:** మండల పరిధిలోని గుండెపురి గ్రామంలో మహిళలకు బతుకమ్మ చీరలను స్థానిక ఎంపిపి నెమరుగొమ్ముల స్నేహలత శనివారం చీరలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేణుక, ఎంపిటిసి జమ్మిలాల్, నాయకులు జానీ, నర్సింహరెడ్డి, మహేష్, బిక్షం, ప్రమోద్, మంగ, తదితరులు పాల్గోన్నారు.

## అర్హులైన వారికే ప్రభుత్వ పథకాలు అందజేయాలి

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 07 మనం న్యూస్:** నిజమైన నిరుపేద కుటుంబానికి చెందిన అర్హులకు ప్రభుత్వ పథకాలను అందించాలని పోనుగోడు గ్రామస్తులు శనివారం కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టంగా ప్రవేశ పెడుతున్న పథకాలు, పేద కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకుని సంఘంలో తాము గౌరవంగా జీవించేందుకు అందిస్తుంటే, వాటిని నీరు గార్చే విధంగా కొందరు ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రవర్తిస్తున్నారని, ఆర్థికంగా ఉన్నవారికి ప్రజా ప్రతినిధులకు, అధికారులకు తెలిసిన వారికే పథకాలు అందుతున్నాయని, వాటికి అర్హులైన వారికి అందటంలేదని హుజూర్‌నగర్ నియోజకవర్గం, గరిడేపల్లి మండలం పోనుగోడు గ్రామానికి చెందిన ఎస్సీ మాల, మాదిగ కుటుంబాల ప్రజలు విమర్శించారు. గ్రామంలోని ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు ఒక్కటై ఒకే కుటుంబానికి చెందిన ముగ్గరికి పథకాలు ఇచ్చారని, అంతకుముందు ప్రభుత్వ పథకాలు తీసుకున్న వారే దళితబంధును తీసుకుంటున్నారని, కనీసం ఉండేందుకు నివాసంలేని మాలో కొందరికి ఆ పథకాలు అందకుండా వారిలో వారే పంపకాలు చేసుకుంటున్నారని ఆరోపించారు. ఇదేమని ప్రశ్నిస్తే బెదిరింపులకు సైతం దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తమ దుస్థితిని స్థానిక ఎమ్మెల్యేకు విన్నవించేందుకు వెళితే ఆయన అందుబాటులో లేరని, తమగోడును జిల్లా కలెక్టర్‌కు చెప్పుకునేందుకు ఇక్కడికి వచ్చామని,



ఇకనైన పోనుగోడు గ్రామంలో క్షేత్రస్థాయిలో ఉన్నతాధికారులు పర్యవేక్షించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ ఆందోళనలో గ్రామానికి చెందిన పగిమాని రవి, నందిపాటి బిక్షం, బొజ్జ రవి, రామసుందర్, సైదులు, సత్తయ్య, కళ్యాణ్, ఇరుగు శాంత, లలిత, సైదమ్మ,నాగమ్మ, సోమమ్మ, ఎల్లమ్మ, రాజు, పాల్గొన్నారు.

## రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ అందజేయాలి

### – మహిళ సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లీశ్వరి



**హుజూర్ నగర్,అక్టోబర్7,మనంన్యూస్:** తెలంగాణ ప్రభుత్వం రైతులకు రూ. లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామన్న హామీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరుతూ శనివారం రైతుసంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ డైరెక్టర్, మహిళ సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లీశ్వరి మాట్లాడుతూ.... 2018 డిసెంబర్ నెలలో రూ. లక్ష రూపాయలు రుణం తీసుకున్న రైతులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఈ 5సంవత్సరాల కాలంలో తీసుకున్న రుణం కాస్తా వడ్డి, ఆపరాధ రుసుముకే సరిపోయిందని రుణమాఫీ కూడా పూర్తిస్థాయిలో రైతులందరికి కాలేదన్నారు. తక్షణమే రుణమాఫీ కాని రైతులకు వెంటనే మాఫీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు పులిచింతల అంజిరెడ్డి, రామకృష్ణారెడ్డి, వీరారెడ్డి, వంశీ, చంద్రారెడ్డి, అన్వేష్‌రెడ్డి, శ్రీనివాస్, శీగినం ఉపేందర్, వడ్లనపు వెంకన్న, శివాజీ, కిషోర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యం ప్రజలకు సేవలందించిన అధికారులకు ధన్యవాదాలు

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 07 మనం న్యూస్:** జిల్లా అభివృద్ధిలో కీలకంగా పని చేసి, సమాజ సేవలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటు నిస్వార్థంగా విధులు నిర్వహించిన జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి జడ్పీ వైస్ చైర్మన్ గొపగాని నారాయణ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. శనివారం జిల్లా పరిషత్ కార్యాలయంలో 3వ సంఘస్థాయి(వ్యవసాయం)కి చైర్మన్‌గా వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... వ్యవసాయంలో రాష్ట్రం సిద్ధించిన తర్వాత సిఎం కేసిఆర్ సమూలమైన మార్పులను తీసుకొచ్చారని, ఈ కృషిలో తమ వంతు సహాయసహకారలను అధికారులు అందిస్తు రాష్ట్రాన్ని, జిల్లాను దేశంలోనే అగ్రగామిగా నిలిపారని అందుకు వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు. 2014 ముందు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రైతులు సాగు నీరు, సరైన విద్యుత్ అందక అరిగోస పడ్డారని, వర్షబావ ప్రాంతంగా ఈ జిల్లా ఉండేదని, ఎల్లప్పుడు కరువుతో పోరాటం చేసిన జిల్లాలో వ్యవసాయకుటుంబం నుంచి వచ్చిన




ముఖ్యమంత్రి కేసిఆర్, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిలు ఇక్కడి రైతుల కష్టాలను తీర్చారని, నాడు బీడు భూములుగా దర్శనమిచ్చే ఇక్కడి నేలలు నేడు పచ్చని పోలాలతో దర్శనమిస్తున్నాయని, దీనికి కారణం కాళేశ్వరం, ఎస్సారెస్పీ జలాలే అన్నారు. రైతులకు, ప్రజలకు వారి అవసరాలను తీర్చడంలో జిల్లా అధికార యంత్రంగం ఎప్పుడు తమ సహాయాన్ని అందజేశారని, ఇక ముందు కూడా ఇలాగే వారి సేవలు ప్రజలందరికి అందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిఈఓ సురేష్‌కూమార్, జడ్పీటిసి జానీమియా, వివిధ శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## పాఠశాల ప్రాంగణంలో వైన్స్ దుకాణాలకు అనుమతి ఇవ్వొద్దు

**తుంగతుర్తి అక్టోబర్ 07 మనం న్యూస్:**
మండల కేంద్రంలో ఇటివల కొత్తగా మంజురు అయిన వైన్స్ దుకాణాలను పిల్లలు చదువుకునే పాఠశాల సమీపంలో ఏర్పాటుకు అనుమతులు ఇవ్వొద్దని శ్రీ విద్యాభారతి యాజమాన్యం శనివారం ఎక్సైజ్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... పాఠశాల అంటేనే పవిత్రమైన దేవాలయం లాంటిదని, దానిని అనుకొని కొత్త మంజురైన మధ్యందుకాణం ఏర్పాటుకు అనుమతి ఇవ్వొద్దని సంబంధిత అధికారులు ఆదిశగా చర్యలు చేపట్టాలని కోరారు. ఇక్కడే ఏర్పాటు చేస్తే ఆ ప్రాంతం మంధుబాబులకు అడ్డగా మారి విద్యార్థులకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి అనుమతిని నిరాకరించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గోన్నారు.

## ఆడబిడ్డల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**జాజిరెడ్డిగూడెం, అక్టోబర్07(మనం న్యూస్):** ఆడబిడ్డల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ అన్నారు. శనివారం జాజిరెడ్డిగూడెం, ఉయ్యాలవాడ, అడివెంల గ్రామంలో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ పేద, దనిక బేదం లేకుండా మహిళలందరూ బతుకమ్మ పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ పేద మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు పెరుమండ్ల పద్మావెంకటయ్య, సాగర్ల బుచ్చయ్య, కుంభం ఉషారాణినాగరాజు, గ్రామశాఖ అధ్యక్షుడు పొన్న హరిప్రసాద్, కోటమర్తి మల్లయ్య, పిట్టల జానీ, చిర్రబోయిన వెంకన్న, వార్డు సభ్యులు మమత, యాగానందం, సురేష్, రాజు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### – సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను



**హుజూర్‌నగర్,అక్టోబర్7,మనంన్యూస్:** మధ్యాహ్న భోజన కార్మికుల సమ్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన కార్యక్రమం శనివారంకు 9వ రోజుకు చేరింది. ఈ దీక్షలకు సీఐటీయూ నాయకులు మద్దతు ప్రకటించాచు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను మాట్లాడుతూ.... గత 30సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన కార్మికులు చాలిచాలని వేతనాలతో నెలనెల వేతనాలు రాకున్న దుర్భర పరిస్థితులలో విధులు నిర్వహిస్తున్నారని జీవో 8ప్రకారం మధ్యాహ్న భోజన కార్మికులకు రూ. 18వేల వేతనం, పీఎఫ్, ఈఎఫ్, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు సూరమ్మ, లక్ష్మీ, నాగమణి, మంగమ్మ, సత్యవతి, విశాలంధ్రా, వరలక్ష్మీ, పద్మ, సంరాజ్యం, వెంకటమ్మ, సావిత్రి, వీరమ్మలు పాల్గొన్నారు.

## పోలీసు ఉద్యోగం సాధించిన విజయలక్ష్మీకి సన్మానం



**హుజూర్‌నగర్,అక్టోబర్7,మనంన్యూస్:** ఇటీవల విడుదలైన పోలీసు కానిస్టేబుల్ ఫలితాలలో పట్టణానికి చెందిన విజయలక్ష్మీ సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించడం పట్ల జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో హర్షం ప్రకటించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జనచైతన్య ట్రస్ట్ సభ్యులు వంశీ, శివశంకర్, సాయి, శ్రీపతిలు మాట్లాడుతూ... జనచైతన్య ట్రస్ట్ తరుపున ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నామని ట్రస్ట్ సభ్యుడైన శ్రీపతి భార్య విజయలక్ష్మీ పోటీ పరీక్షలలో విజయం సాధించడం చాలా సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో దగ్గుపాటి రమేష్, కాశీ విశ్వనాథ్, విజయ్, రాజేష్, రాంబాబు, నాగార్జున, జాకీర్, వెంకటేష్ వీరాంజనేయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కృషికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన నకిరేకల్ బార్ అసోసియేషన్

**నకిరేకల్, అక్టోబర్ 07,(మనం న్యూస్):** ఎంతో కాలం నుండి ఎదురుచూసిన కళ ఈ రోజు సాకారం అయింది మేము కొరగానే తన వంతు కృషి చేస్తానని మాట ఇచ్చిన శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ప్రత్యేక దృష్టి పెట్టి జిల్లా మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి సహకారంతో నకిరేకల్ కు సీనియర్ సివిల్ జడ్జి కమ్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టు మంజూరు చేయించినందుకు వారిని సత్కరించి ,ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన నకిరేకల్ బార్ అసోసియేషన్ సభ్యులు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అక్కినపల్లి వీరస్వామి,%ూ౹ూ% నోముల మనోహర్,న్యాయవాదులు పులి



పాపయ్య, పోతుల మల్లయ్య,దొడ సోమయ్య,నోముల కేశవ రాజు,పేర్ల కృష్ణకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ ఎడమ కాలువకు నీరు విడుదల..

**నాగార్జునసాగర్ అక్టోబర్ 7 మనం న్యూస్:** సీఎం కేసీఆర్ ఆదేశానుసారం నాగార్జునసాగర్ ప్రాజెక్టు అధికారులతో కలిసి ఎమ్మెల్యే నోముల భగత్ శనివారం నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నోముల భగత్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొమ్మిది సంవత్సరాలలో ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఎనిమిది సంవత్సరాలు రెండు పంటలకు నీటిని విడుదల చేశామని, ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల వల్ల ఈ ఏడాది నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో డెడ్ స్టోరేజ్ కి చేరుకోవడంతో నీటి విడుదల చేయలేకపోయామని అయినా సరే ఖరీఫ్ సాగు చివరి దశలో ఉన్న ఆయకట్టు రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో జిల్లాకు సంబంధించిన ఎమ్మెల్యేలు, మంత్రితో కలిసి రైతుల సమస్యలను గురువారం సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లటం జరిగిందని వెంటనే రైతులను కాపాడాలనే ఉద్దేశంతో నీటి విడుదలకు ఆదేశాలు ఇచ్చిన ముఖ్యమంత్రి కెసిఆర్ కు నాగార్జునసాగర్ నియోజకవర్గ రైతుల తరపున ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఎస్ ఈ నాగేశ్వరరావు మాట్లాడుతూ రోజుకు 0.5 టిఎంసిల చొప్పున పది రోజులపాటు ఐదు టీఎంసీల నీటిని ఎడమ కాలువ ద్వారా మొదటి జోన్ రైతులకు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు , రాష్ట్ర మున్సిపల్ చైర్మన్ కర్ణ అనూష శరత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్లు జువ్వాజీ వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి ,రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మారెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మన్ మందా రఘువీర్ , నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎస్ ఈ నాగేశ్వర రావు,ఈ ఈ మల్లికార్జున్ ,డీ ఈ శ్రీనివాస్, ఏ ఈ కృష్ణయ్య , తదితరులు పాల్గొన్నారు.

**సాగర్ రిజర్వాయర్ సమాచారం...**

నాగార్జునసాగర్ రిజర్వాయర్ పూర్తిస్థాయి గరిష్ట నీటిమట్టం 590 అడుగులు కాగా ఇది 312.50 టి ఎం సీ లకు సమానం. ప్రస్తుత నీటిమట్టం



525.20 అడుగులు ఉండగా ఇది 158.9286 టి.ఎం.సి ల కు సమానం. అయితే నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా0.5 క్యూసెక్కులు నీరు అవుట్ ఫ్లోగా విడుదల అవుతుండగా, రిజర్వాయర్ కు ఎటువంటి ఇన్ఫ్లో రావటం లేదు. అదేవిధంగా ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుంచి ఎటువంటి విద్యుత్తు ఉత్పత్తి జరగడం లేదు. అయితే మొత్తం అవుట్ ఫ్లో 0.5 క్యూసెక్కులు ఉండగా,ఇన్ ఫ్లో మాత్రం నిల్.

## గోల్డెన్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు అభినందనలు

**కోదాడ,సెప్టెంబర్ 07 మనం న్యూస్:** పోలీస్,వ్యాయామ ఉపాధ్యాయ ఉద్యోగాల సాధన కు అండగా గోల్డెన్ స్పోర్ట్స్ క్లబ్ ఉంటుంది. గోల్డెన్ స్పోర్ట్స్ క్లబ్ శిక్షణను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి. పోలీస్ వ్యాయామ ఉపాధ్యాయ ఉద్యోగాల సాధన కు గోల్డెన్ స్పోర్ట్స్ క్లబ్ అండగా ఉంటుందని స్పోర్ట్స్ క్లబ్ వ్యవస్థాపకులు నామ నరసింహ రావు అన్నారు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన కానిస్టేబుల్ ఉద్యోగాల ఫలితాల్లో గోల్డెన్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో శారీరకదారణ పరీక్షలకు శిక్షణ పొంది ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు కెఆర్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గతంలో కోదాడలో పోలీస్ ఉద్యోగాల సాధనకు శిక్షణ సౌకర్యం లేకపోవడంతో నగరాలకు వెళ్లి వేలకు వేలు ఫీజులు కట్టలేక నిరుద్యోగ యువత ఇబ్బంది పడే వారిని వారి సమస్యలను దృష్టిలో ఉంచుకొని కోదాడలోని గోల్డెన్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాలుగా ఉచితంగా శిక్షణ ఇస్తున్నామన్నారు ప్రతి ఏడాది తమ వద్ద శిక్షణ పొందిన వారు ఎస్సైలుగా పోలీసులుగా వ్యాయామ ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు పొందారని చెప్పారు. కె.ఆర్.ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్.నాగు మాట్లాడుతూ గోల్డెన్ స్పోర్ట్స్



క్లబ్ పోలీసు ఉద్యోగాల సాధన కు అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపికైన అభ్యర్థులు యరగని వేణు,సాయి,శ్రీహరి,మహేష్,నరేష్ రెడ్డి,గోపి ఉన్నారు...

## బతుకమ్మ చీరలు పంపిణీ

**త్రిపురారం, అక్టోబర్ 7 మనం న్యూస్ :** త్రిపురారం మండలం బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న త్రిపురారం మండల ఎంపీపీ, జడ్పిటిసి త్రిపురారం మండలం అంజనపల్లి గ్రామంలో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న త్రిపురారం మండల ఎంపీపీ అనుముల పాండమ్మ శ్రీనివాస్ రెడ్డి,జెడ్పీటీసీ భారతి భాస్కర్ నాయక్, ఎంపీటీసీ గజ్జల నారాయణమ్మ ,అంజనపల్లి సర్పంచ్ అవిరెండ్ల వీరయ్య ,తదితరులు పాల్గొన్నారు.



## బియ్యం పంపిణీ ఆర్థిక సాయం



**త్రిపురారం, అక్టోబర్ 7 మనం న్యూస్:** 75 కేజీల బియ్యం పంపిణీ ఆర్థిక సాయం మేకల వెంకట్‌లి దుగ్గేపల్లి గ్రామంలో రేపు అనగా ఆదివారము బైరబోయిన వెంకటప్పయ్య దశ దినకర్మ కార్యక్రమానికి గాను,మన మేకల శ్యాంసుందర్ (మాజీ సర్పంచ్) కుమారుడు వెంకట్,"75 కేజీల" బియ్యం ఇవ్వడ%శీ% జరిగింది. చనిపోయిన రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి దహన సంస్కారాల నిమిత్తం 5000 రూపాయల ఆర్థిక సహాయం చేసిన విషయం విధితమే గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పల్లపు బుద్ధుడిని పరామర్శించిన శేపూరి రవీందర్



**చిట్యాల, అక్టోబర్ 07(మనం న్యూస్ ):** చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడు తండ్రి పల్లపు ఇస్తారి అకాల మరణం చెందడం జరిగినది. సమాచారం అందిన వెంటనే బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేపూరి రవీందర్ వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి పూల మాల వేసి నివాళులు అర్పించారు. పల్లపు బుద్ధుడిని ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశాడు. వారి వెంట బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, బూత్ అధ్యక్షులు రావుల వెంకన్న, బీజేపీ సీనయర్ నాయకులు ఇమ్మడి విజయ్ లు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరల పంపిణీ



**నాగార్జునసాగర్ అక్టోబర్ 7 మనం న్యూస్:** నందికొండ మున్సిపాలిటీ పరిధి లోని ఐదవ వార్డులో,ఐదవ వార్డు కౌన్సిలర్ హీరేకార్ రమేష్ జి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ అని, ఇది మహిళలకు ఆడబిడ్డలకు ఎంతో ఇష్టమైన పండుగ అని ఈ సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ, మంగతా నాయక్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి, ఏఐబిఎస్ఎస్ నందికొండ పట్టణ అధ్యక్షుడు రామావత్ మోహన్ నాయక్, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు ఆదాస్ విక్రమ్ మున్సిపల్ వార్డు అధికారులు నిరంజన్,చిన్నమల్లు,ఆర్పీలు రేణుక,రత్నకుమారి, మహిళలు పాల్గొన్నారు

## ఎంపికైన ఆర్మీ, పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులను సన్మానించిన శివాజీ యూత్

**ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 7 (మనం న్యూస్)** :తాజాగా విడుదలైన ఆర్మీ పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగ పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించిన ఆత్మకూరు పట్టణానికి చెందిన అభ్యర్థులు కోరే శివ కుమార్ (ఆర్మీ), బత్తిని సునీత, ఎలగందుల దివ్య, వనం మహేష్, ఎలిమినేటి రమేష్, పైళ్ల రమేష్, కందడి మహిపాల్ రెడ్డి, బీసు నరేష్(కానిస్టేబుల్) అభ్యర్థులను శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. అధ్యక్షులు కోరే మల్లేశం మరియు ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడా మైదానంలో వారు కష్టపడిన ఫలితమే ఆర్మీ పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగ సాధన సాధ్యం అయిందని, దాంతో పాటు తల్లి దండ్రుల ఉపాధ్యాయుల ప్రోత్సాహం తోడు కావడం వారి విజయానికి నాంది అన్నారు. ఉద్యోగం సాధించిన




అభ్యర్థులు ఉత్తమ ప్రతిభతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ అజీమ్, ధీగోజు శ్రీనివాస్ చారి మురారిశెట్టి వెంకటేశ్వర్లు, కోరే కుమారు, తవిటి వెంకటేశ్వర్లు, కోరే అశోక్, శిగ మల్లేష్, కోరే రాజు, పంజాల మదు, మహేష్, తొండల అనిల్, పంజాల రాజు, నాతి వినయ్, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ మరియు పోలీస్ ఫలితాల్లో ఎంపికైన అభ్యర్థులను సన్మానించిన సర్పంచ్ నగేష్

**ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 7 (మనం న్యూస్):** తాజాగా వెల్లడైన ఆర్మీ, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగ ఫలితాల్లో ఎంపికైన కోరే శివ కుమార్ (ఆర్మీ), బత్తిని సునీత, లోడి అఖిల, ఎలగందుల దివ్య, బాసవాడ సంధ్య, వనం మహేష్, ఎలిమినేటి రమేష్, పైళ్ల రమేష్, మల్లం సూర్య, కందడి మహిపాల్ రెడ్డి, బీసు నరేష్(కానిస్టేబుల్) అభ్యర్థులను మరియు వారి తల్లి దండ్రులను శనివారం స్థానిక సర్పంచ్ జన్నాయికోడె నగేష్ సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నగేష్ మాట్లాడుతూ తాజాగా విడుదలైన ఆర్మీ, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగ ఫలితాలలో ఆత్మకూరు గ్రామానికి చెందిన మొత్తం అభ్యర్థులు 11 మంది ఎంపిక కావడం ఆత్మకూరు గ్రామానికే గర్వకారణం అన్నారు. ఎంపికైన అభ్యర్థుల విజయానికి నాంది పలికిన తల్లి దండ్రులు , చదువు చెప్పిన ఉపాధ్యాయు లకు కృతజ్ఞతలు తెలిపారు. అర్హత సాధించిన అభ్యర్థులు తమ ప్రతిభతో ఉన్నత శిఖరాలను అ ధి రో హి ం చి గ్రామానికి, తల్లి



దండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షులు లోడి వెంకటయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, బత్తినీ ప్రదీప్ (ఆర్మీ), అభ్యర్థుల తల్లి దండ్రులు లోడి వెంకటయ్య కవిత, బాసవాడ గోరయ్య, బీసు శంకరయ్య, వనం పోచయ్య, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఒకే కుటుంబంలో రెండు టికెట్లు అనేది ?

**:ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు వంటిది ?**

**కోదాడ,అక్టోబర్ 07మనం న్యూస్:**
ఒకే కుటుంబంలో రెండు టికెట్లు అనే రాచరికపు వ్యవస్థ నశించాలి రెండు ప్రాంతాలను తమ గుప్పిట్లో పెట్టుకుని ప్రజలను అమాయకులని చేసి ఆడించే రోజులు పోయాయి అనాది కాలంగా ఓటు విలువ తెలియని అమాయకపు ప్రజలు మీ రాచరికపు వ్యవస్థకు భూస్వామ్య వ్యవస్థకు బానిసత్వం చేశారు ఇకపై మీలాంటి మరియు ప్రజలకు అందుబాటులో లేని ఎన్నికల ముందు ప్యారాషూట్ లా దిగి ఎన్నికలు అయిపోయాక బంజారాహిల్స్ కేంద్రంగా రాజకీయాలు చేసే వ్యక్తులకు కోదాడ ప్రజానికం తప్పక బుద్ధి చెప్పాలి మరియు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కూడా ఆలోచించి ఒక కుటుంబంలో రెండు టికెట్ల విషయం పై ఇప్పటికే చాలా వివాదాలు జరిగాయి కాబట్టి ఒకే కుటుంబం లో రెండు టికెట్లు కేటాయించకుండా ఆశావాహులకు సరైన బుద్ధి చెప్పాలని కోదాడ ప్రజానికం తరపున డిమాండ్ చేస్తున్నామని నలమాధ శ్రీకాంత్ యాదవ్ టీఎస్ యు ఓయూ ప్రెసిడెంట్ అన్నారు.



# మంచినీటి పైపులైను పనులను ప్రారంభించిన జడ్పిటిసి నారబోయిన స్వరూప రాణి-రవి ముదిరాజ్

**మునుగోడు అక్టోబర్ 07(మనం న్యూస్) :** మునుగోడు మండల కేంద్రపరిధిలోని చోల్లేడు గ్రామంలో 4 లక్షల రూపాయల జిల్లా పరిషత్ నిధులతో మంచినీటి పైపులైన్ పనులను ప్రారంభించిన జిల్లా సాంఘిక సంక్షేమ స్థాయి సంఘం చైర్మన్%డ% మునుగోడు జడ్పిటిసి నారబోయిన స్వరూప రాణి రవి ముదిరాజ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల కోసం జెడ్పిటిసి నిధులనుండి త్రాగునీరు కోసం మంచినీటి పైపులైన్ కు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జనిగల మహేశ్వరి సైదులు, ఎంపీటీసీ సభ్యులు వనం నిర్మల యాదయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు బుడగపాక నాగరాజు, మండల అధికార ప్రతినిధి వనం లింగయ్య, గ్రామవార్డు సభ్యులు జి. యాదయ్య, దోటి నాగరాజు, గ్రామ రైతు సమన్వయ సమితి క న్వీ న ర్ ముప్పావెంకట్ రెడ్డి, కార్మిక విభాగం మండల అధ్యక్షులు కట్కూరు శంకర్, యువజన నాయకులు వనం శంకర్, పెంబల



సైదులు, బుష్పాక నరసింహ, నారగోని నాగరాజు, కదిరే లింగస్వామి, బైరవకొండ వెంకన్న, ముదిరాజ్ సంఘం నాయకులు వనం వెంకన్న, బేరి కృష్ణయ్య, బుడిగపాక కాశయ్య, చిగుళ్ల మల్లయ్య, కొంక కృష్ణయ్య, కొంపెల్లి శ్రీశైలం, వంగూరు శంకర్, చిగుళ్ల నరసింహ, బుడిగపాక బిక్షం, బండారు మల్లేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి కుటుంబానికి ఆపన్న హస్తము అందించిన చిరుమర్తి లింగయ్య



**చిట్యాల,అక్టోబర్ 07 (మనం న్యూస్):** చిట్యాల పట్టణ కేంద్రానికి చెందిన అమరోజు క్రిష్ణ వైద్య అవసరాల నిమిత్తం సిఎం సహాయనిధి ద్వారా రూ. 8 లక్షల చెక్కును నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య నార్కట్ పల్లి క్యాంప్ కార్యాలయంలో అందజేశారు అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎంతోమంది పేదల కుటుంబాలలో వెలుగులు నింపారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, పొన్నం లక్ష్మయ్య, గంట శ్రీనివాస్ రెడ్డి,కుక్కల మోహన్, కోమటిరెడ్డి అమరేందర్ రెడ్డి, అమరోజు వెంకటేశం, అమరోజు శ్రీరాములు, అమరోజు వెంకట్ పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన దుబ్బాక వెంకట్ రెడ్డి





**చిట్యాల,అక్టోబర్ 07(మనం న్యూస్):** చిట్యాల మండలం నేరడ గ్రామంలో గత కొద్దిరోజుల క్రితం మరణించిన గోగికార్ రామోజీ కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దుబ్బాక శోభ వెంకట్ రెడ్డి. అనంతరము శుక్రవారం నాడు మరణించిన ఈపూరి రుక్కమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వడ్డగాని నరసింహ, మిర్యాల నరేష్, మిర్యాల మహేందర్, ముషం శ్రీనివాస్, మర్ల సుఖేందర్ రెడ్డి, వడ్డేపల్లి రాములు, వడ్డగాని రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్ఏ ఫారంలు ఎన్నికల అధికారి ప్రవీణ్ కు అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురిగి నరసింహ గౌడ్.

**మునుగోడు అక్టోబర్ 07(మనం న్యూస్) :** మునుగోడు మండల కేంద్రానికి సంబంధించిన బీఎల్ఏ ఫారంలు శనివారం రోజున చండూర్ తహసీల్దార్



కార్యాలయంలో ఎన్నికల అధికారి ప్రవీణ్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని దిమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో. మండల అధ్యక్షులు సురిగి నర్సింహా గౌడ్, బ్లాక్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మగోని అనిల్ గౌడ్, పట్టణ అధ్యక్షులు యాసరాని దినేష్, పాల్గొన్నారు.

# బీఎస్పీ ఆధ్వర్యంలో హెూం మినిస్టర్ దిష్టి బొమ్మ దగ్ధం



**నల్గొండ, అక్టోబర్ 7( మనం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర హెూం శాఖ మాత్యులు మహమూద్ అలీ సహనం కోల్పోయి తన వ్యక్తిగత గన్మెన్ పై దాడి చేయటం చేయడాన్ని బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది అని జిల్లా ఉపాధ్యక్షులు కోడి బియ్యం ప్రసాద్ అన్నారు. నల్లగొండలోని క్లాక్ టవర్ సెంటర్లో మురళి దహనం చేస్తూ, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శు భాకాంక్షలు చెప్పే ఘటనలో మంత్రి మహమూద్ అలీ సభ సమక్షంలో గన్మెన్ పై దాడి చేయటం ప్రజాస్వామ్యం పట్ల వీరికి ఏ పార్టీ గౌరవం ఉందో ఈ ఘటన బట్టి అర్థమవుతుందని , గతంలో కూడా హరీష్ రావు ఎర్ర పెల్లి దయాకర్ రావు లాంటి మంత్రులు బహుజనుల పై ప్రత్యక్షంగా దాడి చేయడం వంటి ఘటనలను తెలంగాణలో ప్రజాస్వామ్యం ఎలా ప్రవర్తిస్తున్నది అర్థమవుతుందని , పునరావృతం కాకుండా ఉండాలంటే హెూం వ ం ం ( తి వహాయంవెుందలిని వంంత్రివర్గానికి భారతరత్ చేయాలని బాధితులకి వెంటనే క్షమాపణ చెప్పాలని జిల్లా ఆర్గనైజేషన్ సెక్రెటరీ వంటపాక యాదగిరి డిమాండ్ చేశారు. నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి కొల్లోజు వినోదాచారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ నాయకులు షేక్ చాంద్ పాషా, బివిఎఫ్ నాయకులు పెరిక బిలాస్, జిల్లా స్వేరో నాయకులు అనుముల సురేష్, నియోజకవర్గ అధ్యక్షులు దున్న లింగస్వామి, మిర్యాలగూడ ఇంచార్జ్ క్రాంతి కుమార్, ప్రధాన కార్యదర్శి సూరారం రాంప్రసాద్, పట్టణ అధ్యక్షుడు బొజ్జ నరసింహ కొత్తపెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్, అక్టోబర్ 07,(మనం న్యూస్):** నకిరేకల్ పట్టణ బైపాస్ రోడ్ సాయి ప్రియ హెూటల్ దగ్గర నిర్వహించిన విలేఖరుల సమావేశంలో పాల్గొన్న తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంఎల్ఏ వేముల వీరేశం.ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...మోసపూరిత కల్వకుంట్ల కుటుంబానికి చరమాగీతం పాడి,తెలంగాణా రాష్ట్రం ఇచ్చిన సోనియామ్మను దీవించి,ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుందాము అని అన్నారు.కేసిఆర్ ప్రభుత్వం %ంజూంఎ% వంటి బోగస్ వ్యవస్థల ద్వారా యువతకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి,యువత జీవితాలతో చెలగాటం ఆడుతున్న కల్వకుంట్ల ప్రభుత్వాన్ని ఇంటికి పంపించే కార్యక్రమంలో యువత ముందు ఉండాలని సూచించారు.మీ దీవెనలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత మొదటి సంవత్సరంలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాము అని 6 గ్యారంటీ స్కీములలో ప్రకట ించడం జరిగింది అని గుర్తుచేశారు.మీ అమూల్య మైన ఓటును కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు మీద వేసి,మంచి బారి మెజారిటీని కాంగ్రెస్ అభ్యర్థులకు ఇచ్చి,కాంగ్రెస్ పార్టీని దీవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# కొలువు తో ఫ్యామిలీలో స్థిరత్వం..!

## - ఎన్ బీ ఆర్ ఫౌండేషన్ పేదలకు భరోసా..! - సివిల్ పీసీ లకు సన్మానం..!



**మిర్యాలగూడ అక్టోబర్ 07 (మనం న్యూస్) :** వ్యవసాయ కూలీలుగా దినసరి వేతనంతో కుటుంబాలను గడుపునే వారి ఇళ్లల్లో ప్రభుత్వ కొలువును సాధిస్తే వారి ఫ్యామిలీ ఆర్థిక స్థిరత్వం దిశగా బాటలు పడతాయని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, ఎన్ బీ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ అన్నారు. ఇటీవల టీఎస్ఎల్పీఆర్బీ విడుదల చేసిన పోలీస్ కానిస్టేబుల్ తుది రాత పరీక్షల ఫలితాలలో ఎన్ బీ ఆ ర్ ఫౌండేషన్ శిక్షణ పొందిన స్టూడెంట్స్ సత్తా చాటారు. కాగా శనివారం సదరు అభ్యర్థులు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యేను, సిద్దార్థను కలిసి కృతజ్ఞతలు చెప్పారు. అనంతరం సదరు స్టూడెంట్స్ కు ఎన్ బీ ఆర్ ఫౌండేషన్ పక్షం నుంచి సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో యువత ను అన్ని విధాల ప్రోత్సహించే లక్ష్యంతో ఇప్పటికే జాబ్ మేళాలో ఏర్పాటు చేస్తుండగా ప్రభుత్వం విడుదల చేసే నోటిఫికేషన్ల కు అనుగుణంగా శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. యువత అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సీ చైర్మన్ బైరం బుచ్చయ్య(సంపత్), మాజీ ఏఎంసీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, టీచర్లు సుద్దుల సైదులు, వెంకటరత్నం, శిరసన గండ్ల శ్రీకాంత్ చారి, గ్రంథాలయ ఇంచార్జి కుమ్మరికుంట్ల సుధాకర్, పోలగాని శ్రీనివాస్ ఉన్నారు.

# లియాఫీ సంఘ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన



**భువనగిరి, అక్టోబర్ 7 (మనం న్యూస్):** భువనగిరి పట్టణం సింగన్నగూడెంలో లైఫ్ ఇన్సూరెన్స్ అజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (లియాఫీ) సంఘ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి పనులను శనివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ప్రారంభించారు. అనంత రం దివ్యాంగులకు వాహనాలను, బ్యాటరీ ట్రై సైకిల్ లను అందజేశారు. దివ్యాంగులకు 6 రెట్రో ఫిట్టెడ్ మోటోరైజ్డ్ ద్విచక్ర వాహనాలను మరియు 3 బ్యాటరీ వీల్ ఛైర్స్ , 3 బ్యాటరీ ట్రై సైకిల్ లను ఉమెన్ అండ్ చైల్డ్ , డిసబెల్డ్, సీనియర్ సిటిజన్స్ డిపార్ట్మెంట్ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ ద్వారా భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి అందజేశారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



**భువనగిరి, అక్టోబర్ 7 (మనం న్యూస్):** భువనగిరి పట్టణంలోని సింగన్నగూడెం గూడెం వద్ద తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు శనివారం పట్టణంలోని స్థానిక ఏకే ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అందజేశారు. 17వ వార్డు లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పత్రాలు పంపిణీ కార్యక్రమంలో 17వ వార్డు బీ ఆర్ ఎస్ నాయకుల చెన్న మహేష్ వార్డ్ అధ్యక్షుడు గాదె శ్రీనివాస్ మరియు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సమగ్రాభివృద్ధికి కృషి చేస్తా..!

## - కౌన్సిలర్ సాధినేని స్రవంతి శ్రీనివాసరావు



**మిర్యాలగూడ అక్టోబర్ 07 (మనం న్యూస్) :** మిర్యాలగూడ పట్టణంలోని ఆరవ వార్డులో గల ఇందిరమ్మ-4 శివారు కాలనీ లోని ముత్యాలమ్మ, ఎల్లమ్మ తల్లి గుడి వెనుక బజారులో సి డి పీ నిధులతో రూ.5 లక్షల సీసీ రోడ్డు పనులను శనివారం ఆమె ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు పరిధిలోని ఇందిరమ్మ కాలనీ ఆవాస గేటెడ్ కమ్యూనిటీ లోని అన్ని వీధులలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు సహకారంతో సీసీ రోడ్లు, డ్రైనేజీలతో పాటు మౌలిక వసతులు కల్పనకు చేస్తానన్నారు. అన్ని వర్గాలకు చెందిన ప్రజల నివాసం ఉండే ఈ కాలనీ అభివృద్ధి కొరకు ప్రజల సహకారంతో శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, అందుకు అందరూ సహకరించాలన్నారు. తమ వార్డును మరో జూబ్లీహిల్స్ కాలనీ గా సుందరంగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమములో బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, శ్రీనన్న సైన్యం పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్న గ్రామాలు

## -గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తాలి దేవరకొండ శాసన సభ్యులు అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్

**చింతపల్లి అక్టోబర్ 7(మనం న్యూస్):** ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్న గ్రామాలు అని దేవరకొండ శాసన సభ్యులు, నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం చందంపేట మండలం ఫకీర్ నాయక్ తాండలో రూ.80లక్షలతో చేపడుతున్న బిటి రోడ్డు పనులకు,మనవత్ తాండలో రూ.26.10లక్షలతో నిర్మించిన మిషన్ భగీరథ ట్యా%శీ%కును,పొల్లేపల్లి గ్రామంలో రూ.28లక్షలతో నిర్మించిన మిషన్ భగీరథ ట్యా%శీ%కును ప్రారంభించారు,మన ఊరు -మన ప్రభుత్వం-మన పథకాలు" కార్యక్రమం భాగంగా చందంపేట మండలం గన్నేర్లపల్లి రూ.40లక్షల అభివృద్ధి పనులకు,ధర్మ తాండలో రూ.1.12కోట్లతో చేపడుతున్న బిటి రోడ్డు పనులకు,హాంక్య తాండలో రూ.40లక్షల అభివృద్ధి పనులకు,వెల్మగూడెంలో రూ.160లక్షలతో చేపడుతున్న బిటి రోడ్డు పనులకు,కోరుట్ల గ్రామంలో రూ. 80లక్షలతో చేపడుతున్న బిటి రోడ్డు పనులకు,తెల్దెవరపల్లిలో రూ.5.48కోట్లతో బిటి రోడ్డు పనులకు,మోత్య తాండలో రూ.80లక్షలతో చేపడుతున్న బిటి రోడ్డు పనులకు,మోత్య తాండలో రూ.60లక్షల అభివృద్ధి పనులకు,తెల్దెవరపల్లి గ్రామంలో 1.10కోట్ల అభివృద్ధి పనులకు,పాత తెల్దెవరపల్లి గ్రామంలో రూ.95లక్షల అభివృద్ధి పనులకు,బండక్రింది తాండలో రూ.1.60కోట్లతో చేపడుతున్న బిటి రోడ్డు పనులకు,బొల్లారం గ్రామంలో రూ.60లక్షల అభివృద్ధి పనులకు,యాలమలమంద గ్రామంలో రూ.62.60లక్షల అభివృద్ధి పనులకు,నక్క దుబ్బ తండాలో రూ.3.20కోట్లతో చేపడుతున్న బిటి రోడ్డు పనులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శంకుస్థాపన ,ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారికి ప్రజలు ఘనంగా



స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా అని ఆయన అన్నారు.ప్రతీ నెల పల్లె ప్రగతి కింద నిధులను మంజూరు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఆయన అన్నారు.తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి వర్గాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటున్నది బిఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన తెలిపారు.సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్న గ్రామాలు అని ఆయన అన్నారు.రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ పథకాలు దేశానికి ఆదర్శం అని ఆయన అన్నారు.మిషన్ భగీరథ ద్వార ప్రతి ఇంటింటికి సురక్షితమైన తాగు నీరు అందించడం జరుగుతుంది అని ఆయన అన్నారు.గ్రామాలు సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.కోట్లాది రూపాయలతో గ్రామాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.వ్యవసాయానికి 24గంటల కరెంట్ అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ గారిది అని ఆయన అన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు ఇవాళ తెలంగాణలో జరుగుతున్నది అని ఆయన పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ పథకాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కార్యకర్తలను కోరారు. అంతేగాకుండా, గ్రామాల్లో నిర్మిస్తున్న వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాలు, సీసీ రోడ్ల నిర్మాణం, చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లను ప్రభుత్వం అందజేస్తున్నదని చైతన్యపర్చాలని కోరారు. ప్రతీ గ్రామంలో రైతులను విజ్ఞానవంతులుగా చేసేందుకు రైతు వేదికలను ప్రభుత్వం నిర్మించిందని చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నున్సవత్ పార్వతిచందు నాయక్,జడ్పీటీసీ నేనావత్ బుజ్జిలచ్చిరాం,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొండేటి మల్లా రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య,మాజీ ఎంపీపీ ఏర్పుల గోవింద్ యాదవ్,బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు యసాని రాజవర్ధన్ రెడ్డి,రైతు బంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,మాజీ అధ్యక్షుడు కేతవత్ లక్ష్మణ్ నాయక్,రమావత్ మోహన్ కృష్ణ,గోసుల అనంతగిరి,సర్పంచులు కొర్ర మంగమ్మరమేష్,కేతవత్ పాపా నాయక్,అర్జున్ సింగ్,నేనావత్ దేవా,కేతవత్ నెహ్రు,శ్రీను,రవి,నగిళ్ళ మహేష్, శంకర్,వెంకటయ్య, రమేష్ పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్ష

- బీఆర్ఎస్ పార్టీ అంటే చెప్పిందే చేస్తాం చేసేదే చెప్తాం
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన
- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 7 (మనం న్యూస్) :** ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలో బీఆర్ఎస్ పార్టీ చెప్పిందే చేస్తుందని చేసేదే చెప్పుతుందని, అభివృద్ధి సంక్షేమం మా పార్టీకి శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం యాదగిరిగుట్ట మండలంలో ని దాతర్పల్లి మాసాయిపేట గౌరాయపల్లి చిన్న గౌరాయపల్లి బహుపేట గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే హాజరైనారు తదనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ , ప్రజలకు మెరుగైన 24 గంటల కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. ప్రతి ఆడ కూతురి వివాహానికి ఒక లక్ష 16 వేల రూపాయలు అందిస్తున్నామని, అభివృద్ధి సంక్షేమ పథకాలకు కేరాఫ్ అడ్రస్ తెలంగాణ రాష్ట్రమని దేశం తెలంగాణ వైపు చూస్తుందని అభివృద్ధితో రాష్ట్రం ముందుకు వెళుతుందని అన్నారు.కుల మతాలకు అతీతంగా ప్రజల కు ప్రభుత్వ ఫలాలు అందుతున్నాయని అన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులైనటువంటి కాంగ్రెస్ బిజెపి పార్టీల నాయకులలో కార్యకర్తలు వేల సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని పాత కొత్త కలయికతో బీఆర్ఎస్ పార్టీ బలోపేతం అయిందని అన్నారు. యాదగిరిగుట్ట మండలంలోని దాతర్ పెల్లి గ్రామంలో 7 లక్షల 50 వేలు రూపాయలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ శంకుస్థాపన చేశారు, మాసాయిపేట గ్రామంలో ఒక కోటి పది లక్షల రూపాయలతో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు, గౌరాయపల్లి గ్రామంలో 20 లక్షల రూపాయలతో గ్రామపంచాయతీ భవనము 5 లక్షల రూపాయలతో బీసీ కమ్యూనిటీ హాల్ 12 లక్షల రూపాయలతో బిసి కమిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు, చిన్న గౌరాయిపల్లి గ్రామంలో 20 లక్షల రూపాయలతో గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన, సాదువెల్లి గ్రామంలో 99 లక్షల రూపాయలతో బీసీ కమిటీ హాల్ కు శంకుస్థాపన చేశారు, కమటం గూడెం గ్రామంలో 20 లక్షల రూపాయలతో గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు, ధర్మారెడ్డి గూడెం గ్రామంలో 20 లక్షల రూపాయలతో గ్రామపంచాయతీ భవనానికి నాలుగు లక్షల రూపాయలతో అండర్ డ్రైనేజీకి శంకుస్థాపన చేశారు, కాచారం గ్రామంలో ఐదు లక్షల రూపాయలతో ఎస్సీ కమిటీ హాల్ కు శంకుస్థాపన చేశారు, బాబుపేట గ్రామంలో 7 లక్షల 50 వేల రూపాయలతో ఎస్సీ కమిటీ హాల్ కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, జడ్పిటిసి తోటకూరి అనురాధ, పిఎసిఎస్ చైర్మన్ రామ్ రెడ్డి, యువజన నాయకులు కౌడె మహేందర్ ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వార్డు బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు సభ్యులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ తోనే అభివృద్ధి..!

- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు



**మిర్యాలగూడ అక్టోబర్ 07 (మనం న్యూస్) :** సీఎం కేసీఆర్ పాలనలో మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని బాపూజీ నగర్ పబ్లిక్ హెల్త్ ఫండ్స్ రూ.1 కోటి వ్యయంతో నిర్మించిన వైకుంఠ దామాన్ని మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, వైస్ చైర్మన్ కుర్ర విష్ణు తో కలిసి ప్రారంభించారు. అదే విధంగా 6వ వార్డు ఇందిరమ్మ కాలనీలో, బాపూజీ నగర్ సీసీ రోడ్లకు, ఆర్ అండ్ బీ ఫండ్స్ రూ. 2 కోట్లతో తుంగపాడు నుంచి బాబు సాయి పేట వరకు నిర్మించే వంతెన పనులకు రాష్ట్ర రైతు ఆగ్రోస్ ఛైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, వార్డు కౌన్సిలర్ సాధినేని స్రవంతి శ్రీనివాసరావు, ఇతర లోకల్ లీడర్ల తో కలిసి అలాగే స్థానిక ఖబరస్తాన్ లో రూ. 20 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసింద్రు. అనంతరం సామ్య తండా, కుంట కింది తండా, కుర్యా తండా లో కొత్తగా నిర్మించిన జీపీ బిల్డింగ్ లను ప్రారంభం చేశారు. ఈ నెల 10వ తేదీన మంత్రి కేటీఆర్ హాజరు కానున్న బహిరంగ సభ స్థల ప్రదేశాన్ని జిల్లా ఎస్పీ అపూర్వ రావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ఇప్పటికే వేల కోట్లను ఇచ్చిందన్నారు. ఈ ప్రాంతాన్ని రాష్ట్రంలోనే ముందు వరసలో ఉంచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్



**నకిరేకల్, అక్టోబర్ 07,(మనం న్యూస్):** నకిరేకల్ పురపాలక సంఘం కార్యాలయ ఆవరణలో బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపడుచులకు బతుకమ్మ చీరలను నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆదేశాల మేరకు నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ శనివారం 5,6,1,7,8,10,19వ వార్డ్ ల లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా అధికారికంగా నిర్వహిస్తూ వస్తున్నారని,పండుగ సందర్భంగా రాష్ట్రంలోని మహిళలందరికి ఉచితంగా చీరల పంపిణీ చేపట్టారన్నారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ కమిషనర్,నకిరేకల్ పట్టణ అధ్యక్షుడు సైదిరెడ్డి,కౌన్సిలర్లు మట్టిపల్లి కవిత వీరు, పల్లె విజయ్,నాయకులు, ప్రజా ప్రతినిధులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ , ఎమ్మార్వో



**త్రిపురారం, అక్టోబర్ 7 మనం న్యూస్:** త్రిపురారం మండలం పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్, ఎమ్మార్వో గాజుల ప్రమీలలి త్రిపురారం మండలం లో చెన్నయిపాలెం, వస్త్రంతండా, మాటూరు, సత్యంపాడు తండా, రాగడప, లచ్చతండా, బడాయిగడ్డ, కాపువారిగూడెం గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ వారి వెంట త్రిపురారం తహసీల్దార్ గాజుల ప్రమీల మరియు నాయబ్ తహసీల్దార్ ఆర్ ఐ గుండెబోయిన సైదులు తదితరులు ఉన్నారు.

# దళిత బంధు పథకంలో దళారులను నమ్మవద్దు

## -దళిత బంధు లో పూర్తి పారదర్శకంగా అర్హుల ఎంపిక జరుగుతుంది.
## - గృహ లక్ష్మీ పథకం అన్ని గ్రామాలకు అందిస్తాం:ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ,సెప్టెంబర్ 07మనం న్యూస్:** దళిత బంధు పథకంలో దళారులను నమ్మవద్దని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ స్పష్టం చేశారు.శనివారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..... దళిత బంధు పథకం పూర్తిగా అర్హులకు అందజేస్తామని తెలిపారు.దళిత బంధు పథకంలో కొందరు రాజకీయంగా రెచ్చగొడుతున్నారని దళిత బంధు పథకం నిరంతర ప్రక్రియ అని ఎలక్షన్ కోడ్ తో సంబంధం ఉండదని చెప్పారు. దళితుల మధ్య విభేదాలు సృష్టించడానికి కొన్ని రాజకీయ పార్టీలు పనిగట్టుకుని విభేదాలు సృష్టిస్తున్న ఆయన విమర్శించారు.నియోజకవర్గానికి దళిత బంధు పథకం 1100 మందికి మంజూరు కి అవకాశం ఉందని మరో 200 మందికి ముఖ్యమంత్రి కేసీఆర్ అనుమతితో మంజూరయ్యే విధంగా కృషి చేస్తానన్నారు దళిత బంధు పథకం డబ్బులు పంచుకునే పథకం కాదని ఆయా గ్రామాల్లో యూనిట్లను మాదిరిగా ఏర్పడి ఉపాధి అవకాశాలు కల్పించుకుని లబ్ది పొందే పథకం అన్నారు దళిత బంధువు పథకం మంజూరుకు ఆయా గ్రామాల్లో గ్రామ కార్యదర్శులకు లేదా మండల పరిషత్ కార్యాలయాల్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు గృహలక్ష్మి పథకం నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు మంజూరు చేస్తామన్నారు నియోజకవర్గ వ్యాప్తంగా 6000 మందికి అవసరమైతే మరి కొంతమందికి పథకం వర్తింప చేస్తామన్నారు. గృహలక్ష్మి పథకం ఆయా మండలాల తాసిల్దారులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పథకాల మంజూరులో ఎటువంటి రాజకీయ లబ్ధి కానీ పక్షపాత వైఖరులు కానీ లేవని,అధికారులు దరఖాస్తుదారుల అర్హతలను బట్టి పారదర్శకంగా ఎంపిక చేస్తారని తెలిపారు.



# క్రీడలతోనే మానసిక ఉల్లాసం

## - వన్టౌన్ సిఐ సత్యనారాయణ

**నల్గొండ -అక్టోబర్ 7 (మనం ప్రతినిధి ) :** క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని వన్టౌన్ సీఐ సత్యనారాయణ అన్నారు.నల్గొండ పట్టణం అబ్బాసియా కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన రీబాక్స్ క్రికెట్ క్లబ్ ను స్థానిక కౌన్సిలర్ మారగోని భవాని గణేష్ తో కలిసి పట్టణ వన్ టౌన్ సిఐ జి సత్యనారాయణ ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన రీబాక్స్ క్రికెట్ క్లబ్ ను యువకులు సద్వినియోగపర్చుకొని ఫిట్నెస్ ని ఏర్పరచుకోవాలని చెడు వేసినాలకు బానిస కాకుండా క్రీడల్లో రాణించాలని దానివల్ల మానసికంగా శారీకంగా ఆరోగ్యంగా ఉంటారని, క్రికెట్ క్లబ్ ను ఏర్పాటు చేసిన ఆర్గనైజర్లకు అభినందనలు సీఐ తెలిపారు. రీబాక్స్ ఆర్గనైజర్స్ ముబషిర్, అవైజ్, ప్రశాంత్ రెడ్డిలు మాట్లాడుతూ నల్గొండ వన్ టౌన్ ఏరియా అబ్బాసియ కాలనీలో ఆహ్లాదకరమైన మైదానంలో రీబాక్స్ క్రికెట్ క్లబ్ ను ఏర్పాటు చేశామని ఇందులో అనుభవజ్ఞులైన క్రికెట్ కోచ్ లతోట్రైనింగ్ ఇస్తారని మరియు పిల్లలు యువకులు క్రికెట్ లో ప్రతిభ కనబడుచుకోవాలని ఉత్సాహం ఉన్న వారు ఉత్సాహంగా పాల్గొంటున్నారని తమరి వద్ద ట్రైనింగ్ తీసుకుంటూ ఆటల్లో రాణిస్తున్నారని తెలిపారు ఇందులో రెండు గ్రౌండ్ లను ఏర్పాటు చేశారని మినీగ్రౌండ్ కు 300%తీం% బిగ్ గ్రౌండ్ 500%తీం% ఫీజు తీసుకుంటామని తెలిపారు. నల్గొండ పట్టణ క్రీడాకారులు యువకులు సద్వినియోగపరచుకొని వారిని ఆశీర్వదించాలని మీడియా సమావేశంగా కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐఎంఐఎం నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు అహ్మద్ కలీం, తెలంగాణ మైనారిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ ఏ ఖాన్, 23 వ వార్డు కౌన్సిలర్ ఇంతియాజ్, సివిల్ ఇంజనీర్ షేక్ జునైద్ హాష్మి, మరియు స్థానికులు రీబాక్స్ క్రికెట్ క్లబ్ నిర్వాహకులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 7 (మనం న్యూస్) :** మండలంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు అయిన చెక్కులను ఆత్మకూరు(ఎం) పట్టణంలో వేముల భాగ్య భర్త నర్సింహ్మా రూ.58500, కోరే లక్ష్మీ భర్త భిక్షపతి రూ.42500, నిమ్మల రామనర్సమ్మ భర్త నర్సయ్య రూ.22500, తవిటి అరుణ తండ్రి శంకర్ రూ.17500 చెక్కులను బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల రైతు కోర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, రైతుబంధు జిల్లా డైరెక్టర్ బీసు ధనలక్ష్మి, గ్రామశాఖ అధ్యక్షులు కోరే వెంకన్న, గ్రామ రైతు కోర్డినేటర్ నాతి స్వామి, మండల మహిళ అధ్యక్షురాలు సొలిపురం అరుణ, మైనార్టీ అధ్యక్షులు ఎండి అజ్జిముద్దీన్, నాయకులు మజ్జిక రాంబాబు, కదిరే నవీన్, మజ్జిక బీరయ్య, కోరే కనకయ్య, గట్టు అశోక్, రంగా పరుశురాములు, తవిటి రాజు, కొండపల్లి సాంబ, గార్దసు లింగయ్య, వేముల నర్సింహా, మల్గ బీరయ్య, మజ్జిక మల్లయ్య, లోడి సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.



## బతుకమ్మ చీరాల పంపిణీ

**త్రిపురారం, అక్టోబర్ 7 మనం న్యూస్:** ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్, జానారెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు వెంటనే వెనకకి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖండించారు. త్రిపురారం మండల కేంద్రము లో శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయం లో బతుకమ్మ చీరాల పంపిణీ లికార్యక్రమం లో ఎమ్మెల్యే నోముల భగత్ యాదవ్ మాజీ మంత్రి జనా రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని త్రిపురా రం గ్రామ పార్టీ అధ్యక్షుడు అనుముల వెంకట్ రెడ్డి అధ్యక్షతన శ ని వా ర ం తీ వ్ర ం గా ఖండించారులికార్యక్రమంలో %జూఎ% శ్రీనివాస్, ఆలంపల్లి జానయ్య, చిలుముల శ్రీను, అంజి రెడ్డి, సాంబయ్య, పండు, సైదులు పాల్గొన్నారు.



## ప్రింట్ మీడియా నూతన మండల కమిటీ ఎన్నిక



**అడవిదేవులపల్లి, అక్టోబర్ 7: (మనం న్యూస్ ) :** మండల ప్రింట్ మీడియా నూతన కమిటీని శనివారం మండల కేంద్రంలో రైతు వేదిక నందు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా కేశబోయిన నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా సన్నాయిల రాము,ఉపాధ్యక్షులుగా కోట్రా జమానంద్, కోశాధికారిగా గజవెల్లి నరేష్ కుమార్, కమిటీ సభ్యులుగా కంచుకొమ్ముల శ్రీనివాస్, పసుపులేటి శ్రీనివాస్, కోట్రా గోవర్ధన్లు ఎన్నికయ్యారు. సందర్భంగా మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కేశబోయిన నర్సయ్య, రాము మాట్లాడుతూ మండల జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తామని , తననియామకానికి సహకరించిన వారికి వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల రిపోర్టర్లు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**నకిరేకల్, అక్టోబర్ 07,(మనం న్యూస్):** నకిరేకల్ పట్టణంలో రూ. 26 కోట్లతో చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులలో భాగంగా మెయిన్ సెంటర్ లో జంక్షన్, డివైడర్, ఫుట్ పాత్ పై టైల్స్ ఏర్పాటు పనులను శనివారం ఆదికారులతో కలిసి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరిశీలించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...150 కోట్ల నిధులతో నకిరేకల్ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. సుశాల రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.సీఎం కేసీఆర్ నాయకత్వంలో మంత్రులు కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు.అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నకిరేకల్ మండలానికి చెందిన ముగ్గురి లబ్ధిదారులకు షాది ముబారక్ చెక్కులను అందజేసిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, కౌన్సిలర్లు మట్టిపల్లి వీరు, పల్లె విజయ్, నోముల కేశవ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## యాభై వేయిల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్, అక్టోబర్ 07,(మనం న్యూస్):**

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు కి చెందిన సీనియర్ నాయకులు మాచర్ల(కొండారం) వెంకన్న అనారోగ్యంతో మరణించగా వారి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, 50,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన నకిరేకల్ మాజీ శాసన సభ్యులు, ఉద్దీపన ఫౌండేషన్ చైర్మన్ వేముల వీరేశం.